### నేడు కొల్లూర్‌లో

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి హరీశ్‌రావు
- 6067 లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు



కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాలు

సంగారెడ్డి, అక్టోబర్ 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం జంటనగరాల్లోని లబ్ధిదారులతోపాటు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లను సోమవారం అందజేస్తున్నది. సంగారెడ్డి జిల్లా కొల్లూర్‌లోని కేసీఆర్‌నగర్‌లో ప్రభుత్వం పెద్ద సంఖ్యలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించింది. ఇటీవలే ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ ప్రారంభించారు. గత నెల మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్‌తోపాటు పటాన్‌చెరులో నియోజకవర్గంలోని 4వేల మందికిపైగా లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించి పత్రాలను అందజేశారు. తాజాగా సోమవారం మరోమారు 6067 మంది లబ్ధిదారులకు మంత్రి హరీశ్‌రావు డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయనున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని 463 మంది లబ్ధిదారులు, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 359, గోషామహల్‌లోని 1327 మంది లబ్ధిదారులకు మంత్రి హరీశ్‌రావు డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేయనున్నారు. నాంపల్లి నియోజవకర్గానికి చెందిన 763 మంది, ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన 1643 మంది, చార్మినార్ నియోజకవర్గానికి చెందిన 1512 మంది లబ్ధిదారులకు ఇండ్లను అందజేయనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ ప్రారంభం కానుంది. ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితోపాటు ఇతర ఎమ్మెల్యేలు పాల్గొనున్నారు.



కంది : బేగంపేట సర్పంచ్ రాజేందర్‌నాయక్, వార్డు సభ్యులు, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడుతున్న హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్



పెద్దశంకరంపేట : నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న రాఘవానితండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు

# కాంగ్రెస్‌వి మాయమాటలు

- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్
- కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన బేగంపేట సర్పంచ్, వార్డు సభ్యులు
- కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ హామీలను నమ్మొద్దు
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంది/ పెద్దశంకరంపేట, అక్టోబర్ 1 : రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయం ఖాయమని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. కంది మండలం బేగంపేట సర్పంచ్ రాజేందర్‌నాయక్, వార్డు సభ్యులతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆదివారం చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరూ లబ్ధిపొందుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు, 24 గంటల నాణ్యమైన విద్యుత్, ఆసరా ఫించన్లు, రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తోపాటు గృహలక్ష్మి పథకాలు అర్హులైన ప్రతి ఇంటికీ చేరుతున్నాయని తెలిపారు. ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న మహానీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావ..**

వచ్చే ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెబుతున్నారని విమర్శించారు. కల్లిబొల్లి మాటలను ప్రజలు నమ్మొద్దని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గ్యారంటీ హామీలు అసత్య హామీలని, వాటిని అమలు చేయలేరన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఇలాంటి హామీలు ఇచ్చి, ఇప్పుడు అక్కడి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. 65 ఏండ్ల పాలనలో జరగని అభివృద్ధిని కేవలం పదేండ్లలో చేసి చూపించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదన్నారు. వచ్చే ఎన్నికల్లో అరచేతిలో వైభోగం చూపించే కాంగ్రెస్ యత్నాలను తిప్పికొట్టాలన్నారు. గత ఎన్నికల్లో మాయమాటలు నమ్మి సంగారెడ్డి ఎమ్మెల్యేను గెలిపిస్తే ఒక్కరోజైనా ప్రజల మధ్యకు వచ్చాడా ? అని ప్రశ్నించాడు. మళ్లీ ఎన్నికలు వస్తున్నందున ప్రజలు మరోసారి మోసపోవద్దని, జరిగిన, జరగనున్న అభివృద్ధిని ఆలోచించి బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని చింతా ప్రభాకర్ కోరారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చేర్యాల ప్రభాకర్, బీఆర్‌ఎస్ కంది మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ చెంద్రి శ్రీనివాస్, నాయకులు సాయిగౌడ్, పుల్లారెడ్డి, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన రాఘవానితండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు**

నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో పెద్దశంకరంపేట మండలం రాఘవానితండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకుల బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న పథకాలను గుర్తించి, జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ సుభాశ్, నాయకులు లక్ష్మణ్‌నాయక్, నెహ్రూనాయక్, రమేశ్‌నాయక్, రంజిత్‌నాయక్, బాబీనాయక్ పాల్గొన్నారు.



సాయినగర్‌కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- సమస్యల పరిష్కారమే లక్ష్యం
- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- సాయినగర్‌కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రామచంద్రాపురం, అక్టోబర్ 1 : పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆర్సీపురం డివిజన్ సాయినగర్ కాలనీలో రూ.2.47కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్డు, యూజీడీ లైన్, కాలనీ సొసైటీ కార్యాలయ నిర్మాణానికి డివిజన్ కార్పొరేటర్ పుష్పానగేశ్‌తో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు. గతంలో ఎప్పుడూ జరుగని అభివృద్ధి బీఆర్‌ఎస్ హయాంలోనే జరుగుతుందన్నారు. వంద శాతం ప్రజా సమస్యలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని అన్నివర్గాలు, అన్నిమతాల సమన్వయంతో అందరికీ సమాన న్యాయం చేస్తున్నామని తెలిపారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలతో పేదలు సంతోషంగా జీవిస్తున్నారని, సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రజలందరూ గమనించి బీఆర్‌ఎస్ పార్టీకి పట్టంకట్టాలని కోరారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ నర్సింహగౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్‌ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్, డివిజన్ అధ్యక్షుడు గోవింద్, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, రవికిరణ్‌గౌడ్, పండరి, నారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, యాదిరెడ్డి, ప్రీతిగౌడ్, అర్చన, వెంకటేశ్వర్లు, భాస్కర్ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387


# రైతుల బాగుకు సీఎం కేసీఆర్ తపన

- డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి
- ఖేడ్‌లో డీసీసీబీ భవనానికి శంకుస్థాపన



నారాయణఖేడ్‌లో డీసీసీబీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 1: సీఎం కేసీఆర్ రైతుల కోసమే పరితపిస్తుంటారని, ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య రైతుల మేలు కోసమే ఉంటుందని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న డీసీసీబీ భవనానికి ఆదివారం శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీసీసీబీ దశాబ్దాలుగా అద్దె భవనంలో కొనసాగుతున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు అండగా ఉండడానికి డీసీసీబీకి సొంత భవనాన్ని మంజూరు చేశారని తెలిపారు. మొత్తం రూ. 1.50కోట్లు మంజూరు చేశారని, రూ.1 కోటి నిధులను భవన నిర్మాణానికి, రూ.50 లక్షలను ఫర్నిచర్, ఇతర సదుపాయాలకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు, వెంకట్‌రాములు, నరేందర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, చంద్రయ్యస్వామి, మాజీ సర్పంచ్ ఎంఏ నజీబ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ పరశురామ్, ఏ ఎంసీ వైస్ చైర్మన్ విజయ్‌బుజ్జి, నాయకులు రవీందర్‌నాయక్, రమేశ్‌చౌహాన్, పీఏసీఎస్ చైర్మన్లు, డసీసీబీ మేనేజర్లు, భరత్, సంగమేశ్వర్, వెంకటేశం ఉన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు

ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663

సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658

పటాన్‌చెరు : 80966 77657